**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.30-12-2021.**

**భవానీ దీక్షమాల విరమణ బందోబస్తు ప్రశాంతంగా ముగియడానికి సహకరించిన పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి అభినందనలు తెలిపిన పోలీస్ కమీషనర్**

***.....శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు.....***

విజయవాడ నగరంలో ఇంద్రకీలాద్రిపైన వేంచేసి ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం నందు **ది.25.12.2021వ తేదీ నుండి ది.29.12.2021వ తేదీ వరకు 5 రోజుల పాటు** నిర్వహించిన భవానీ దీక్ష మాల విరమణలు పురస్కరించుకుని నగరం నుండే కాకుండా రాష్ట్రం నలుమూలల నుండి మరియు ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో వచ్చే భవానీలు, భక్తులు మరియు ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా, ట్రాఫిక్ క్రమబద్దీకరిస్తూ, ఎక్కడా కూడా దొంగతనాలు జరుగకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా సమన్వయంతో పరస్పరం సహకారం అందించి, మరీ ముఖ్యంగా కోవిడ్ దృష్ట్యా ప్రతి ఒక్కరూ విధిగా మాస్కులు ధరిస్తూ మరియు కోవిడ్ నియమాలను పాటిస్తూ వివిధ జిల్లాల నుండి వచ్చిన పోలీస్ అధికారులు, లోకల్ పోలీసు అధికారులు మరియు సిబ్బంది అన్ని వేళలా అప్రమత్తంగా వ్యవహరించి అంకిత భావంతో, బాధ్యతగా విధులు నిర్వహించి, ఈ భవానీ దీక్ష మాల విరమణలను విజయవంతమవ్వడానికి నిర్వహించడానికి తోడ్పడినందుకు అందరిని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ది.30.12.2021వ తేదీన విజయవాడ పోలీస్ కమాండ్ **&** కంట్రోల్ నందు జరిగిన అభినందన సభలో పోలీస్ కమీషనర్ గారు బందోబస్తు విధులు నిర్వహించిన పోలీస్ అధికారులకు అమ్మవారి చిత్రపటాన్ని మరియు లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం భవిష్యత్తులో బందోబస్తు మెరుగుపర్చడానికి తీసుకోవలసిన చర్యల గురించి అధికారుల నుండి సూచనలు తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డి.సి.పి. శ్రీ వి.హర్షవర్ధనరాజు, వెస్ట్ జోన్ డి.సి.పి. కె.బాబురావు, సి.ఎస్.డబ్ల్యూ. డి.సి.పి. శ్రీ ఎ.బి.టి.ఎస్.ఉదయ రాణి మరియు నగరంలో విధులు నిర్వహిస్తున్న మరియు ఇతర జిల్లాల నుండి వచ్చిన ఏ.డి.సి.పి.లు, ఏ.సి.పి.లు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్.ఐ.లు తదితరులు పాల్గొన్నారు.

-- xx --